---

పల్లవి: ఇదుగో నేనున్నాను ఎదురుగా నీవున్నావు

ఇదుగో నేనున్నాను ఎదురుగా నీవున్నావు

ఎదలో నీవే నీవే నీవే దాగున్నావు ||ఇదుగో..||

అందెలే ఘల్లుమనే గుండెలే ఝల్లుమనే

కళ్ళేమో తుళ్ళిపడే ఒళ్ళేమో తూలిపడే

అందెలే ఘల్లుమనే గుండెలే ఝల్లుమనే

కళ్ళేమో తుళ్ళిపడే ఒళ్ళేమో తూలిపడే

అందుకే నిన్నే నిన్నే రమ్మన్నాను ||పల్లవి||

పచ్చని పీఠముంది విచ్చిన పువ్వు వుంది

కమ్మని తేనె ఉంది తుమ్మెదను కోరుకుంది

పచ్చని పీఠముంది విచ్చిన పువ్వు వుంది

కమ్మని తేనె ఉంది తుమ్మెదను కోరుకుంది

అందుకో నీవే నీవే నీవే అంటున్నాను ||పల్లవి||

www.telugulyrics.org